క్లుప్తంగా

ఇసుక అక్రమ రవాణా జరగకుండా చర్యలు



ఇసుక క్వారీలను పరిశీలిస్తున్న ఆర్డీవో

చినగంజాం: అక్రమ ఇసుక రవాణా జరగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని చీరాల ఆర్డీవో సూర్యనారాయణరెడ్డి ఆదేశించారు. సోమవారం ఆయన మండలంలోని ప్రభుత్వ భూముల్లో ఇసుక అక్రమ రవాణా జరుగుతుందన్న ఆరోపణలపై ఆయన ఇసుక క్వారీలను సందర్శించి పరిశీలించారు. ఇసుక అక్రమ రవాణా జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా జరిపితే అటువంటి వాహనాలను తక్షణం సీజ్ చేసి, యజమానులపై కేసు నమోదు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహశీల్దార్ జీవిగుంట ప్రభాకర్‌రావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఈ-క్రాప్ నమోదుతో ఉపయోగాలు

మార్టూరు: రైతులు తాము సాగు చేసే పంటల వివరాలను ఈ-క్రాప్ యాప్‌లో నమోదు చేసుకోవాలని మార్టూరు సబ్ డివిజన్ ఏడీఏ కేవీ శ్రీనివాసరావు తెలిపారు. మార్టూరులో సోమవారం నిర్వహించిన పంటల నమోదు కార్యక్రమంలో ఆయన స్థానిక రైతులతో మాట్లాడారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన నమోదు గత నాలుగు రోజులుగా స్థానిక రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. రైతులు సిబ్బందికి తాము సాగు చేసే పంటల వివరాలను తెలిపి నమోదు చేసుకుంటే ఇన్‌పుట్ సబ్సిడీ, క్రాప్ ఇన్సూరెన్స్, పంటల కొనుగోలు తదితర ప్రయోజనాలు పొందగలుగుతారని ఆయన తెలిపారు. కౌలు రైతులు రెవెన్యూ శాఖ ద్వారా కౌలుదారు కార్డు పొంది పంటల నమోదు చేసుకోవచ్చని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఏవో వీ.కిరణ్ కుమార్, వీహెచ్‌ఏ సువర్చల స్థానిక రైతులు పాల్గొన్నారు.

ఆర్టిస్ట్ కుటుంబానికి ఆర్థిక చేయూత



చీరాల అర్బన్: చిత్ర పరిశ్రమలో ఆర్టిస్ట్‌గా పనిచేస్తూ ఈనెల 2వ తేదీన అకాల మరణం చెందిన తాటిచెట్ల రమేష్ కుటుంబ సభ్యులకు ఆర్టిస్టుల సంఘం నుంచి ఆర్థిక చేయూతను అందించారు. సోమవారం చీరాలలోని రైల్వే గేట్ సెంటర్ జాన్‌పేటలో రమేష్ ఇంటి వద్ద సంఘం అధ్యక్షుడు బీ త్యాగరాజు చేతుల మీదగా సాయం అందించారు. కార్యక్రమంలో కే సురేష్‌బాబు, పీ శ్రీను, చీరాల రాజారవి వర్మ, పద్మారావు, జీ రవి, జీ బాలాజీ, సీహెచ్ సురేష్, పీ రవి, కే నారాయణ, జీ శేఖర్, దేవదానం, యాకోబు, పీ సాధు, కే మోహన్‌లు పాల్గొని రూ.20116 అందించారు.

ఆహార కల్తీలపై విద్యార్థులకు అవగాహన



అద్దంకి రూరల్: స్థానిక ప్రభుత్వ కేఆర్‌కే డిగ్రీ కళాశాలలో సోమవారం ఆహార కల్తీపై విద్యార్థులకు ఆహార కల్తీని గుర్తించేందుకు ప్రయోగ పూర్వకంగా వర్క్‌షాపు నిర్వహించారు. పలు కళాశాలల నుంచి విద్యార్థులు పాల్గొని ప్రయోగాలను తెలుసుకున్నారు. కళాశాల ప్రిన్సిపల్ వీ. మోహన్‌రావు అధ్యక్షతన వృక్షశాస్త్ర, రసాయన శాస్త్ర అధ్యాపకులు ఆహార కల్తీని ప్రయోగపూర్వకంగా వివరించారు. కార్యక్రమంలో పీవీ హేమలత, డీ రాజశేఖర్, వీ రామకృష్ణ, వీ ప్రసాద్, అధ్యాపకులు, సిబ్బంది, పాల్గొన్నారు.

పారిశుధ్య కార్యక్రమాలపై ప్రత్యేక డ్రైవ్

బల్లికురవ: పారిశుధ్య కార్యక్రమాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఈవోఆర్డీ దాసరి సుమతి పేర్కొన్నారు. సోమవారం స్థానిక పరిషత్ కార్యాలయంలో 21 గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు, సెక్రటరీలకు శిక్షణా సమావేశం నిర్వహించారు. వర్షాల సీజన్ ఆరంభమైనందున పారిశుధ్య కార్యక్రమాలను నవంబర్ వరకు స్పెషల్ డ్రైవ్‌గా చేపడుతూ వ్యర్థాలను చెత్తనుంచి సంపద కేంద్రాలను తరలించాలన్నారు. పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు తయారు చెయ్యాలన్నారు. ఈశిక్షణలో ఎంపీడీవో బడుగు శ్రీలక్ష్మి, ఐసీడీఎస్ సీడీపీవో దాసరి సుధ కార్యలయ ఏవో రాంబాబు పాల్గొన్నారు.

రాత పుస్తకాలు పంపిణీ

చినగంజాం (పర్చూరు): ఇందిరా కాలనీలోని ఎంపీపీ పాఠశాలలో చదువుకుంటున్న 76 మంది విద్యార్థులకు నూతలపాడు గ్రామానికి చెందిన దాత చిమాటా వెంకటేశ్వర్లు రాత పుస్తకాలను అందించారు. సోమవారం పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో దాత వెంకటేశ్వర్లు తన చేతుల మీదుగా విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నాగమణి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల భవనం



ట్రంకు పెట్టెలతో తయారు చేసిన హెచ్‌ఎం టేబుల్



వసతి గృహం హాల్లో 7,8 తగతుల నిర్వహణ

వసతి లేదు.. చదువు లేదు

- గిరిజన విద్యార్థులకు వసతి అధ్వానం
- బోగస్ రోల్‌తో నిర్వహణ
- రికార్డులో 67 మంది– తరగతుల్లో 36 మంది విద్యార్థులు
- భోజన తయారీలోనూ బోగస్ లెక్కలే
- బోధన సరిలేక పదో తరగతిలో చేరని విద్యార్థులు

వేటపాలెం:

పాఠశాలలు తెరిచి మూడునెలలు అవుతున్నా కూటమి ప్రభుత్వం వసతి గృహాల వైపు కన్నెత్తి చూడటం లేదు. పేద గిరిజన విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడాల్సిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్పొరేట్ సేవలో తరిస్తోంది. గత ప్రభుత్వంలో అయితే పాఠశాలల ప్రారంభం రోజునే విద్యాకానుక పంపిణీ చేసేవారు. అలాగే మధ్యాహ్నం భోజనంలో నాణ్యమైన మెరుగైన మెనూను అందించి విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడ్డారు. గ్రామీణ ప్రాంత పేద గిరిజన విద్యార్థులు చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం రాష్ట్ర గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల్లో ఏర్పాటు చేసింది. అందులో గిరిజన విద్యార్థులకు విద్యతో పాటు వసతి సౌకర్యం కల్పించారు. అయితే ఈగురుకుల పాఠశాల్లో వసతి, విద్యా బోధన సరిగా లేకపోవడంతో విద్యార్థులు చేరడం మానేశారు. దీనితో ఉపాధ్యాయులు వారి ఉద్యోగాలు నిలబెట్టుకోవడానికి బోగస్ రోల్‌ను రికార్డులో నమోదు చేసి ఉన్నతాధికారులకు చూపిస్తున్నారు. మండల పరిషత్ కార్యాలయాల ప్రాంగణంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు అరకొర వసతులు కల్పిస్తూ గురుకులాన్ని నడుపుతున్నారు.

అదే తరగతి రూం.. అదే గదిలో పడక..

విద్యార్థులు వసతికి ప్రత్యేక గదులు లేకపోవడంతో తరగతి గదులనే వసతి గృహంలా ఉపయోగిస్తున్నారు. పగటిపూట తరగతులు నిర్వహిస్తారు. రాత్రిపూట అక్కడే వసతి ఏర్పాటు చేస్తారు. పగటిపూట విద్యార్థుల సామాన్ల పెట్టెలు గోడ పక్కన పెడతారు. అనంతరం ఉపాధ్యాయులు అక్కడే బోధన చేస్తుంటారు.

ఒకే హాల్లో రెండు తరగతులు..

వసతి గృహంగా ఉపయోగించే పెద్ద హాల్లో 7,8 తరగతులు నిర్వహిస్తుంటారు. 7వ తరగతి విద్యార్థులు తూర్పునకు తిరిగి కూర్చోబెడతారు. 8వతరగతి విద్యార్థులను పడమర వైపునకు తిరిగి కూర్చోబెట్టి బోధన చేస్తుంటారు. పాఠశాల్లో విద్యాబోధన అధ్వానంగా ఉండటంతో ఈ ఏడాది పదో తరగతిలో ఒక్క విద్యార్థి కూడా చేరలేదు. దీంతో కేవలం 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు మాత్రమే మొక్కుబడిగా బోధన చేస్తున్నారు.



50 విద్యార్థులకు తయారు చేసిన భోజనం



50 మందికి తయారు చేసిన కూర

రికార్డుల్లో బోగస్ రోల్..

గురుకుల పాఠశాల్లో విద్యాబోధన సరిగా లేకపోవడంతో ఉపాధ్యాయులు తమ ఉద్యోగాల కోసం బోగస్ రోల్ నమోదు చేశారు. రికార్డుల్లో 6 నుంచి 9వ తరగతి వరకు 67 మంది విద్యార్థులు ఉన్నట్లు నమోదు చేశారు. కానీ వాస్తవంగా తరగతి గదుల్లో ఉన్న విద్యార్థులు 36 మంది మాత్రమే..

ఈ విద్యార్థులకు భోజనం తయారీలోనూ బోగస్ రోల్ నమోదు చేస్తున్నారు. వసతి గృహంలో ఉన్న విద్యార్థులు కేవలం 36 మంది ఉంటే 50 మంది భోజనం తయారు చేసినట్లు రికార్డులో నమోదు చేస్తున్నారు.

అటకెక్కిన ట్రంకు పెట్టెలు..

వసతి గృహంలో విద్యార్థులకు ఇవ్వాల్సిన ట్రంకు పెట్టెలు గోదాంలో అటక మీద పేర్చి ఉంచారు. రికార్డుల్లో నమోదైన మేరకు విద్యార్థులకు లేక పోవడంతో మిగిలిన ట్రంకు పెట్టెలు, కాస్మొటిక్స్ పక్కదారి పడుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పట్టించుకొని మెరుగైన వసతి, బోధన అందించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అవసరం



చినగంజాంలో మాట్లాడుతున్న అధికారులు



జే.పంగులూరు: సమావేశంలో మాట్లాడుతున్న యాపీఆర్‌డీ రాంబాబు

- సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ

జే.పంగులూరు: సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక తోడ్పాటు ఇవ్వాలని అధికారులు పేర్కొన్నారు. మండల పరిధిలోని 21 గ్రామాల సర్పంచ్‌లకు, గ్రామ పంచాయతీ కార్యదర్శిలకు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇన్‌చార్జ్ ఎంపీడీఓ, పీఆర్‌ఏఈ రామ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీపీ తేళ్ల నాగమ్మ పాల్గొన్నారు. కార్యక్రమంలో జీపీడీపీపీ, ఎస్‌డబ్ల్యూపీఎస్, పంచాయతీ ఎల్‌ఈడీ వీధి బల్బులు వాటి నిర్వహణ ఖర్చులు, పంచాయతీలకు వచ్చిన ఆదాయాలపై ఖర్చు చేయాల్సిన విధివిధానాల గురించి శిక్షణ ఇచ్చారు. ఉదయం 9 నుంచి 6 గంటలకు 3 రోజుల పాటు శిక్షణ జరిగింది. రెండు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం జరగనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై ప్రత్యేక దృష్టి..

కారంచేడు/మార్టూరు/చినగంజాం: గ్రామాల్లో ప్రజా సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ పీ లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం ఆయన స్థానిక మండల పరిషత్ సమావేశ హాలులో నిర్వహించిన రీఫ్రెష్‌మెంట్ శిక్షణ తరగతుల్లో మొదటి రోజు సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధానంగా గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, డ్రైనేజీ, సాలీడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, జీపీడీపీ సెక్యూరిటీలతో పాటు ఇతర అంశములపైన రాష్ట్రస్థాయి సిబ్బంది వీడియో కాన్ఫరెన్స్ ద్వార శిక్షణనందించారన్నారు. కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కొర్రపాటి అనీల్, సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

- మార్టూరులో ఎంపీడీవో నితిన్ అధ్యక్షతన సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఈవో పీఆర్డీ బొంతా సుబ్బారావు విధులు, బాధ్యతలు, అధికారాల గురించి అవగాహన కల్పించారు.
- చినగంజాం ఎంపీడీవో ఎంపీడీవో కే స్వరూపరాణి అధ్యక్షతన సర్పంచ్‌లు, కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ ఎన్ వేణుగోపాలకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



వేటపాలెం: మాట్లాడుతున్న ఎంపీడీవో శర్మ

వేటపాలెంలో..

వేటపాలెం: గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులు గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ శర్మ సూచించారు. స్థానిక ఐసీడీఎస్ సమావేశ హాల్లో గ్రామ పంచాయతీల అభివృద్ధిపై సర్పంచ్‌లు, కార్యదర్శులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించారు.

గొర్రెలు, మేకల పెంపకందారుల సంక్షేమానికి కృషిచేయాలి



నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులతో సంఘం ప్రతినిధులు

చీరాల: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గొర్రెలు, మేకల పెంపకందారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేసి బడ్జెట్‌లో నిధులు కేటాయింపులు చేసి ఆదుకోవాలని ఏపీ గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి డిమాండ్ చేశారు. గత రెండురోజులుగా చీరాలలోని అంబేడ్కర్ భవనంలో జరుగుతున్న బాపట్ల జిల్లా ప్రథమ మహాసభలు సోమవారంతో ముగిశాయి. రెండోరోజు పలుఅంశాలపై సమావేశం నిర్వహించడంతో పాటుగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈసందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ వర్షాకాలంలో జీవాలకు మూతి జబ్బులు, గాలికుంటు, చిటుకు వ్యాధులు ప్రబలి మృతిచెందుతున్నాయన్నారు. దీనివలన గొర్రెలు, మేకల పెంపకందారులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. అనారోగ్యాలతో మృతిచెందిన జీవాల యాజమానులకు నష్టపరిహారం అందించి అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామ సొసైటీలకు గొర్రెల షెడ్లకు 90 శాతం సబ్సిడీలు ఇవ్వాలని, గ్రామానికి కనీసం 10 మంది గొర్రెల యాజమానులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనారోగ్యాలతో మృతిచెందిన గొర్రెలకు ఒక్కోదానికి రూ.10 వేలు ప్రభుత్వం నష్టపరిహారాన్ని అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గొర్రెలు, మేకలు పెంపకందారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

హనుమారెడ్డి సేవలు ప్రశంసనీయం



ఎంపీడీవోను సత్కరిస్తున్న ఎంపీపీ, సిబ్బంది

బల్లికురవ: ఐదు నెలలపాటు ఎన్నికల విధులతో పాటు, మండల అభివృద్ధికి ఎంపీడీవో వై హనుమారెడ్డి అందించిన సేవలు ప్రశంసనీయమని ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి అన్నారు. సోమవారం ఇక్కడ ఎంపీడీవోగా పనిచేస్తున్న హనుమారెడ్డి, జెడ్పీ సీఈవో ఆదేశాల మేరకు గుంటూరు జిల్లాకు బదిలీపై వెళ్లారు. కార్యాలయ ఏవో రాంబాబు, బాధ్యతలు అప్పగించారు. ఎండీపీవోను ఎంపీపీతోపాటు కార్యాలయ సిబ్బంది, సెక్రటరీలు దుశ్శాలువాతో సత్కరించారు.

పంద్రాగస్టుకు కోర్టు ప్రాంగణం సిద్ధం



గార్డెన్ పనులను పర్యవేక్షిస్తున్న రమేష్‌బాబు, వెంకటేశ్వరరెడ్డి

చీరాల రూరల్: పంద్రాగస్టు వేడులకు చీరాల కోర్టు ప్రాంగణాన్ని సిద్ధం చేస్తున్నారు న్యాయవాదులు. అందులో భాగంగా కోర్టు ముందు భాగంలోని న్యాయ దేవత విగ్రహం ఎదురు సుందరమైన గార్డెన్‌ను ఏర్పాటు చేసేందుకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరవ రమేష్‌బాబు న్యాయవాదులు కలసి పనులను వేగంగా చేయిస్తున్నారు. పంద్రాగస్టుకు ఇంకా మూడు రోజులు మాత్రమే మిగిలి ఉండడంతో బార్ అసోసియేషన్ కల్చరల్ సెక్రటరి ఎ. రాజా సాల్మన్ తను సొంత ధనం రూ. 10,000 ఖర్చుచేసి మొక్కలు తెప్పించారు. వివిధ సమస్యలతో పోలీసు కేసులు, కుటుంబ తగాదాలు, ఆస్తులకు సంబంధించిన కేసుల్లో కక్షిదారులు కోర్టులకు వస్తుంటారని, అటువంటివారు ఆహ్లాదకరంగా ఉండే పచ్చని మొక్కల మధ్య గడుపుతారని న్యాయవాదులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

హెచ్‌ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన అవసరం



అవగాహన కల్పిస్తున్న వైద్యురాలు శ్రావణి



మేదరమెట్లలో బ్రోచర్‌లను ఆవిష్కరిస్తున్న అతిథులు

మేదరమెట్ల: యువత, ప్రజలు హెచ్‌ఐవీ, ఎయిడ్స్ వ్యాధి బారిన పడకుండా అవగాహన కలిగి ఉండాలని వైద్యులు పేర్కొన్నారు. ఆదివారం మేదరమెట్ల గ్రామం యర్రం చినపోలిరెడ్డి ప్రభుత్వ వైద్యశాలలో అవగాహన కల్పించారు. ఎయిడ్స్ నియంత్రణ మండలి, బాపట్ల జిల్లా ఎయిడ్స్ నివారణ సంస్థతో పాటు హెల్ప్ స్వస్పంద సంస్థ టీఐ ప్రాజెక్టు డైరక్టర్ బీవీసాగర్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. వైద్యాధికారిణి డాక్టర్ నిఖిలారెడ్డి మాట్లాడుతూ హెచ్‌ఐవీ బారిన పడినవారి పట్ల వివక్షత చూపించకూడదన్నారు. వ్యాధి బారిన పడిన వారిని కూడా మిగిలిన వారితో పాటు సమానంగా చూడాలని పేర్కొన్నారు. ఎవరికైనా హెచ్‌ఐవీ సోకినట్లు తెలిస్తే వారి విషయాలను బహిర్గతం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో డాక్టర్లు చిట్టిబాబు, హరికృష్ణ, మనోజ్ హర్ష, అద్దంకి ఐటీసీటీ కౌన్సిలర్ రమేష్‌బాబు, హెల్ప్ టీఐ అశోక్, ఆరోగ్య కేంద్ర సిబ్బంది, హెల్ప్ ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

చీరాల రూరల్: హెచ్‌ఐవీ మహమ్మారి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఏఆర్‌టీ కేంద్రం వైద్యురాలు డాక్టర్ శ్రావణి అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోలు బోర్డు సహకారంతో మహిళా మండలి టీఐ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో మీకు తెలుసా అనే నినాదంతో హెచ్‌ఐవీ, ఎయిడ్స్ గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో కాలేజి ప్రిన్సిపల్ మురళి, వైస్ ప్రిన్సిపల్ లీలాకుమారి, కౌన్సిలర్ కరుణామయుడు, ఐసీటీసీ కౌన్సిలర్ వెంకటస్వామి, మహిళా మండలి పీడీ ఆర్. శ్రీనివాసరెడ్డి, ప్రాజెక్టు మేనేజర్ ఎ. శ్రీనివాసరెడ్డి, టీఐ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘాల సలహాలు తీసుకోవాలి



ఎంఈవోకు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందిస్తున్న నాయకులు

కారంచేడు: పాఠశాల విద్య, ఉపాధ్యాయుల సర్దుబాటు విషయంలో ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాల సూచనలు, సలహాలు కచ్చితంగా తీసుకోవాలని ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రపదేశ్ టీచర్స్ ఆర్గనైజేషన్ (ఫ్యాప్టో) నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం యూనియన్ రాష్ట్ర నాయకత్వం పిలుపుతో మండలశాఖ స్థానిక ఎంఈవో మొలబంటి వెంకటేశ్వర్లుకు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు. ఆగస్టు 9వ తేదీన విద్యాశాఖ నిర్వహించిన ఆన్‌లైన్ సమావేశంలో సమస్యల గురించి ప్రస్తావించినప్పటికీ వాటిని పరిగణలోకి తీసుకోకుండా, ఉపాధ్యాయుల సీనియార్టీ అనే చిన్న డిమాండ్‌ను పరిగణలోకి తీసుకోని జీఓ 117, 128 ఆధారంగా పనిసర్దుబాటు చేస్తున్నారని వారు మండిపడ్డారు. 17 రకాల డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని వారు అందించారు. తప్పనిసరిగా ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు జీ రమేష్‌రెడ్డి, షేక్ మీరావలీ, పీ కోటేశ్వరరావు, జీ శ్రీనివాసరావు, కే వెంకటేశ్వర్లు, టీ సృజనకుమారి, యూ షకీలా, డీ నడుగుదేవి, టీ దేవమణి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు



విజేతలైన విద్యార్థులతో ఉపాధ్యాయులు, కరస్పాండెంట్

వేటపాలెం: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ ప్రతిభా పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచినట్లు కొత్తపేటలోని బీఆర్‌కే హైస్కూల్ కరస్పాండెంట్ రాధా కృష్ణారెడ్డి సోమవారం తెలిపారు. వేటపాలెంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల్లో ఈ నెల 9వ తేదీన యలమంచిలి ఫౌండేషన్ వారిచే క్విజ్, వకృత్వ పోటీలు నిర్వహించారు. సీనియర్, జూనియర్ విభాగాల్లో విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. ఈసందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

నిషాముక్త భారత్‌కు పాటుపడాలి

సంతమాగులూరు (అద్దంకి రూరల్): నిషాముక్త భారత్‌కు (యాంటీడ్రగ్స్) ప్రతి ఒక్కరూ పాటు పడాలని సంతమాగులూరు ఎంపీడీవో అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో మొదటి రోజు ప్రతిజ్ఞ చేయించారు.

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు, ఆంజనేయ కాంప్లెక్స్, భాగ్యనగర్, 2వ లేన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ-వేలం అమ్మకం నోటీసు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లకు ప్రత్యేకంగా తెలుపునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటర్ తనఖాలో / ఛార్జిలో ఉన్న దిగువ తెలిపిన స్థిరాస్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సింగరాయకొండ బ్రాంచ్ (సెక్యూర్డ్ క్రెడిటర్) అధీకృత అధికారిచే దిగువ ఋణగ్రహీతలు & హామీదారుల నుండి భౌతికంగా స్వాధీనం తీసుకొనబడినవి, వాటిని సెక్యూర్డు క్రెడిటర్ "ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & ఎక్కడ ఏది ఉన్నా అలాగే" పద్ధతి ద్వారా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి సొమ్ము దిగువ తెలిపిన మొత్తము + వడ్డీ & ఇతర ఖర్చులతో సహా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారుల నుండి రాబట్టుకొనుటకు తేది.29.08.2024 ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. ధరావత్తు & రిజర్వు ధర వివరములు దిగువ తెలుపబడినవి.

సింగరాయకొండ బ్రాంచ్ | బ్రాంచ్ మేనేజర్ : శ్రీ రాజీవ్ చక్రవర్తి | ఫోన్ : 82100 09657

1) ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : 1) శ్రీ గుంజవరపు మోహన రావు, తండ్రి. టి. సుబ్బయ్య, దూబగుంట గ్రామం, కందుకూరు మండలం, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా-523105. 2) శ్రీమతి కొత్తూరి మధురవాణి, భర్త. కె. సత్యనారాయణ, ఇంటి నెం.13-1-2, పిగ్ బజార్, కందుకూరు టౌన్ మరియు మున్సిపాలిటీ, ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు జిల్లా-523105. 3) శ్రీ అత్తంటి నాగేంద్ర రావు, తండ్రి. ఎ. నారాయణ, దూబగుంట గ్రామం, కందుకూరు మండలం, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా-523105

డిమాండ్ నోటీసు తేది : 20.09.2023 — స్వాధీనం తీసుకున్న తేది : 01.02.2024

బకాయి మొత్తం : రూ.6,99,959/- (అక్షరాల ఆరు లక్షల తొంభై తొమ్మిది వేల తొమ్మిది వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే) తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.

స్థిరాస్తి వివరములు : ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా, కందుకూరు టౌన్ మరియు మున్సిపాలిటీ, 22వ వార్డు, డి.నెం.22-2-30 దగ్గర, సర్వే నెం.274/2బొవ్ వద్ద గల 48 4/9 చ.గజాల విస్తీర్ణంలోని ఖాళీ నివాసయోగ్యమైన స్థలం శ్రీమతి కొత్తూరి మధురవాణి గారికి చెందినది. హద్దులు : తూర్పు : 6 అ.ల వెడల్పు గల బజార్, విస్తీర్ణం 26 అ.లు, పడమర : 16 అ.ల వెడల్పు గల బజార్, విస్తీర్ణం 22.9 అ.లు, ఉత్తరం : కొప్పెర్ల వరలక్ష్మి గారి స్థలం విస్తీర్ణం 21 అ.లు, దక్షిణం : గవర్నమెంట్ ట్యాంక్, విస్తీర్ణం 16.6 అ.లు.

రిజర్వు ధర : రూ.10,20,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,02,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,200/-

2) ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : 1) శ్రీ కాకు రమేష్ బాబు, తండ్రి. కాకు సింగయ్య, దరకానిపాడు గ్రామం, గుడ్లూరు మండలం, ప్రకాశం జిల్లా-523281. 2) శ్రీ నల్లాపుల రవి కుమార్, తండ్రి. వెంకట సుబ్బయ్య, బ్రాహ్మణ కాలనీ, పకీర్‌పాలెం, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101.

డిమాండ్ నోటీసు తేది : 26.09.2023 — స్వాధీనం తీసుకున్న తేది : 12.01.2024

బకాయి మొత్తం : రూ.16,55,148/- (అక్షరాల పదహారు లక్షల యాభై ఐదు వేల నూట నలభై ఎనిమిది రూపాయలు మాత్రమే) తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.

స్థిరాస్తి వివరములు : ఐటమ్ నెం.1 : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, కనుమళ్ల గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ప్లాట్ నెం.10, సర్వే నెం.380/1ఎ వద్ద గల 141.33 చ.గజాల విస్తీర్ణంలోని ఖాళీ ఇంటి స్థలం శ్రీ కాకు రమేష్ బాబు గారికి చెందినది. హద్దులు : తూర్పు : మలినేని బక్షయ్య గారి భూమి, విస్తీర్ణం 24 అ.లు, పడమర : 20 అ.ల వెడల్పు రోడ్డు, విస్తీర్ణం 24 అ.లు, ఉత్తరం : ప్లాట్ నెం.9 యొక్క స్థలం, విస్తీర్ణం 53 అ.లు, దక్షిణం : సి.హెచ్ వెంకటేశ్వర్లు మరియు ఓ. లక్ష్మీ నారాయణ గార్ల రహదారి ఫార్మాటింగ్, విస్తీర్ణం 53 అ.లు.

ఐటమ్ నెం.2 : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, కనుమళ్ల గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ప్లాట్ నెం.11, సర్వే నెం. 380/1ఎ వద్ద గల 152.7 చ.గజాల విస్తీర్ణంలోని ఖాళీ ఇంటి స్థలం శ్రీ కాకు రమేష్ బాబు గారికి చెందినది. హద్దులు : తూర్పు : 20 అ.ల వెడల్పు రోడ్డు, విస్తీర్ణం 25 అ.లు, పడమర : 20 అ.ల వెడల్పు రోడ్డు, విస్తీర్ణం 25 అ.లు, ఉత్తరం : ప్లాట్ నెం.12 యొక్క స్థలం, విస్తీర్ణం 55 అ.లు, దక్షిణం : సి.హెచ్ వెంకటేశ్వర్లు మరియు ఓ. లక్ష్మీ నారాయణ గార్ల రహదారి ఫార్మాటింగ్, విస్తీర్ణం 53 అ.లు.

ఐటమ్ నెం.3 : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, కనుమళ్ల గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ప్లాట్ నెం.12, సర్వే నెం. 380/1ఎ వద్ద గల 146.6 చ.గజాల విస్తీర్ణంలోని ఖాళీ ఇంటి స్థలం శ్రీ కాకు రమేష్ బాబు గారికి చెందినది. హద్దులు : తూర్పు : 20 అ.ల వెడల్పు రోడ్డు, విస్తీర్ణం 24 అ.లు, పడమర : 20 అ.ల వెడల్పు రోడ్డు, విస్తీర్ణం 24 అ.లు, ఉత్తరం : ప్లాట్ నెం.13 యొక్క స్థలం, విస్తీర్ణం 55 అ.లు, దక్షిణం : ప్లాట్ నెం.11 యొక్క స్థలం, విస్తీర్ణం 55 అ.లు.

రిజర్వు ధర : రూ.12,65,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,26,500/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.12,650/-

3) ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : 1) శ్రీ కనుమర్తి వెంకటరావు, తండ్రి. కనుమర్తి లక్ష్మీ నరసింహం, ఇంటి నెం.4-117, యస్‌వి కాలనీ, మూలగుంటపాడు, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101. 2) శ్రీ గుంజాల విజయభాస్కర్ రెడ్డి, తండ్రి. గుంజాల వెంకటేశ్వర రెడ్డి, వెంకటేశ్వర గిరిజన కాలనీ, మూలగుంటపాడు గ్రామం, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా-523101.

డిమాండ్ నోటీసు తేది : 06.07.2023 — స్వాధీనం తీసుకున్న తేది : 16.12.2023

బకాయి మొత్తం : రూ.20,07,131/- (అక్షరాల ఇరవై లక్షల ఏడు వేల నూట ముప్పై ఒక్క రూపాయలు మాత్రమే) తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.

స్థిరాస్తి వివరములు : ప్రకాశం జిల్లా, పెద్దవెర్లోపల్లి గ్రామం @ బొమ్మలాటపల్లి, సర్వే నెం.55 లోని ప్లాటు నెం.50 మరియు 51 లలోని 480 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ ఇంటి ప్లాటు యొక్క యజమాని శ్రీ గుంజాల విజయభాస్కర్‌రెడ్డి, తండ్రి : జి.వెంకటేశ్వర రెడ్డి గారికి చెందినది. హద్దులు : తూర్పు : ప్లాటు నెం.లు 60 మరియు 61 ల స్థలము, పడమర : 20 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం : ప్లాటు నెం.52 యొక్క స్థలము, దక్షిణం : 30 అడుగుల వెడల్పు రోడ్డు.

రిజర్వు ధర : రూ.11,58,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,15,800/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.11,580/-

4) ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : 1) శ్రీ కొల్లూరి సుధాకర్, తండ్రి. కె. హరినారాయణ, టాటా టవర్ వీధి, సింగరాయకొండ గ్రామం, ప్రకాశం జిల్లా-523101. 2) శ్రీ మారుబోయిన వెంకట రావు, తండ్రి. ఎమ్. మాలకొండయ్య, మసీదు వీధి, సింగరాయకొండ గ్రామం, ప్రకాశం జిల్లా-523101.

డిమాండ్ నోటీసు తేది : 27.09.2023 — స్వాధీనం తీసుకున్న తేది : 12.01.2024

బకాయి మొత్తం : రూ.13,56,289/- (అక్షరాల పదమూడు లక్షల యాభై ఆరు వేల రెండు వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే) తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.

స్థిరాస్తి వివరములు : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, సోమరాజుపల్లి గ్రామం & పంచాయితీ, ప్లాట్ నెం.25 మరియు 26, సర్వే నెం.594/బి2 వద్ద గల 325.00 చ.గజాలలోని ఖాళీ ఇంటి స్థలం శ్రీ కొల్లూరి సుధాకర్ గారికి చెందినది. హద్దులు : తూర్పు : 20 అ.ల రోడ్డు, విస్తీర్ణం 53 అ.లు, పడమర : ప్లాట్ నెం.24, విస్తీర్ణం 64 అ.లు, ఉత్తరం : వారధి కాలువ, విస్తీర్ణం 50 అ.లు, దక్షిణం : ప్లాట్ నెం.24, విస్తీర్ణం 50 అ.లు.

రిజర్వు ధర : రూ.9,95,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.99,500/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.9,950/-

5) ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : 1) శ్రీమతి కోమట్ల లక్ష్మీ భారతి, భర్త. కె. రాజశేఖర్ రెడ్డి, ఇంటి నెం.5-238/ఎ, జాన్స్ హై స్కూల్ దగ్గర, బైరాగిమఠం, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101. 2) శ్రీ గుంజాల విజయ భాస్కర్ రెడ్డి, తండ్రి. జి. వెంకటేశ్వర రెడ్డి, ఇంటి నెం.4-40, వెంకటేశ్వర గిరిజన కాలనీ, మూలగుంటపాడు, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101.

డిమాండ్ నోటీసు తేది : 21.09.2023 — స్వాధీనం తీసుకున్న తేది : 12.01.2024

బకాయి మొత్తం : రూ.19,81,638/- (అక్షరాల పంతొమ్మిది లక్షల ఎనభై ఒక్క వేల ఆరు వందల ముప్పై ఎనిమిది రూపాయలు మాత్రమే) తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.

స్థిరాస్తి వివరములు : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, పాకల దిబ్బపాలెం గ్రామం మరియు పంచాయితీ, సర్వే నెం.655 మరియు 657 వద్ద గల 484 చ.గజాల విస్తీర్ణంలోని ఖాళీ ఇంటి స్థలం శ్రీమతి కోమట్ల లక్ష్మీ భారతి గారికి చెందినది. హద్దులు : తూర్పు : కోమట్ల ప్రతాప్ రెడ్డి గారి స్థలం, పడమర : విశాఖపట్నం బాల్ యొక్క స్థలం, ఉత్తరం : 12 అ.ల వెడల్పు రోడ్డు, దక్షిణం : జిల్లా పరిషత్ హై స్కూల్ ప్లే గ్రౌండ్ యొక్క ప్రహరీ గోడ.

రిజర్వు ధర : రూ.13,43,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,34,300/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.13,430/-

6) ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : 1) శ్రీ కోమట్ల ప్రతాప్ రెడ్డి, తండ్రి. కె. రాజశేఖర్ రెడ్డి, ఇంటి నెం.5-238/ఎ, జాన్స్ హై స్కూల్ దగ్గర, బైరాగిమఠం, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101. 2) శ్రీ అలవాల తిరుమల రెడ్డి, తండ్రి. ఎ. సుధాకర్ రెడ్డి, ఇంటి నెం.1-50, మూలగుంటపాడు గ్రామం, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా-523101.

డిమాండ్ నోటీసు తేది : 27.09.2023 — స్వాధీనం తీసుకున్న తేది : 12.01.2024

బకాయి మొత్తం : రూ.19,90,256/- (అక్షరాల పంతొమ్మిది లక్షల తొంభై వేల రెండు వందల యాభై ఆరు రూపాయలు మాత్రమే) తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.

స్థిరాస్తి వివరములు : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, పాకల గ్రామం, సర్వే నెం.655 మరియు 657 వద్ద గల 435.60 చ.గజాల విస్తీర్ణంలోని ఖాళీ ఇంటి స్థలం శ్రీ కోమట్ల ప్రతాప్ రెడ్డి గారికి చెందినది. హద్దులు : తూర్పు : పుల్లా శ్రీనివాసులు గారి స్థలం, పడమర : కోమట్ల లక్ష్మీ భారతి గారి స్థలం, ఉత్తరం : 12 అ.ల వెడల్పు రోడ్డు, దక్షిణం : జిల్లా పరిషత్ హై స్కూల్ ప్లే గ్రౌండ్ యొక్క ప్రహరీ గోడ.

రిజర్వు ధర : రూ.12,09,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,20,900/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.12,090/-

7) ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : 1) శ్రీ కోటు ప్రసాద్, తండ్రి. కోటు రమణయ్య, ఇంటి నెం.1-98, రామన్నపాలెం గ్రామం, పొన్నలూరు మండలం, ప్రకాశం జిల్లా-523109. 2) శ్రీమతి అత్తంటి భారతి, భర్త. ఎ నాగేంద్రరావు, 24-2-65, దూబగుంట గ్రామం, కందుకూరు మండలం, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా-523105.

డిమాండ్ నోటీసు తేది : 26.07.2023 — స్వాధీనం తీసుకున్న తేది : 16.12.2023

బకాయి మొత్తం : రూ.21,88,924/- (అక్షరాల ఇరవై ఒక్క లక్షల ఎనభై ఎనిమిది వేల తొమ్మిది వందల ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే) తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.

స్థిరాస్తి వివరములు : ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, కందుకూరు టౌన్ మరియు మున్సిపాలిటీ, 24వ వార్డు, సమీప డి.నెం.24-2-67/3, అసెస్‌మెంట్ నెం.1033015324, సర్వే నెం.51/1సి లో 163 7/9 చ.గజాల విస్తీర్ణం గల ఆర్‌సిసి రూఫ్ నివాస భవనం యజమాని శ్రీమతి అత్తంటి భారతి గారికి చెందినది. హద్దులు : తూర్పు : మున్సిపాలిటీ రోడ్, విస్తీర్ణం 23.6 అ.లు, పడమర : అత్తంటి శ్రీహరి నాయుడు గారి ఇల్లు, విస్తీర్ణం 23.6 అ.లు, ఉత్తరం : అత్తంటి శ్రీనివాసరావు గారి స్థలం, విస్తీర్ణం 65 అ.లు, దక్షిణం : మున్సిపాలిటీ రోడ్, విస్తీర్ణం 65 అ.లు.

రిజర్వు ధర : రూ.14,04,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,40,400/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.14,040/-

8) ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : 1) శ్రీమతి మోపాటి వెంకట రత్నమ్మ, భర్త. ఎమ్ మాధవరావు, ఇంటి నెం.21-08, చౌటపాలెం గ్రామం మరియు పోస్ట్, పొన్నలూరు మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523109. 2) శ్రీ తన్నీరు వెంకట ప్రతాప్, తండ్రి. టి వెంకటేశ్వర్లు, 7-378, శ్రీరామ్ నగర్, వడ్డెపాలెం, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101.

డిమాండ్ నోటీసు తేది : 26.07.2023 — స్వాధీనం తీసుకున్న తేది : 16.12.2023

బకాయి మొత్తం : రూ.17,39,364/- (అక్షరాల పదిహేడు లక్షల ముప్పై తొమ్మిది వేల మూడు వందల అరవై నాలుగు రూపాయలు మాత్రమే) తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.

షెడ్యూల్ ఆస్తి వివరములు : ప్రకాశం జిల్లా, బొమ్మలపల్లి @ పెదవెర్లోపల్లి గ్రామం, ప్లాట్ నెం.45 మరియు 46, సర్వే నెం.55 లో 480 చ.గజాల విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం యజమాని శ్రీ తన్నీరు వెంకట ప్రతాప్ గారికి చెందినది. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.లు 65 మరియు 66 స్థలం, పడమర : రోడ్, ఉత్తరం : ప్లాట్ నెం.47 స్థలం, దక్షిణం : ప్లాట్ నెం.44 స్థలం.

రిజర్వు ధర : రూ.11,58,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,15,800/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.11,580/-

9) ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : 1) శ్రీమతి తన్నీరు మంగమ్మ యొక్క చట్టబద్ధ వారసులు, భర్త. టి. వెంకటేశ్వర్లు, జాన్స్‌పాలెం కట్టింగ్ రోడ్డు, సింగరాయకొండ గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా-523101. 2) శ్రీ తన్నీరు వెంకట ప్రతాప్, తండ్రి. టి. వెంకటేశ్వర్లు, 7-378, శ్రీరామ్ నగర్ వడ్డె పాలెం, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101.

డిమాండ్ నోటీసు తేది : 30.09.2023 — స్వాధీనం తీసుకున్న తేది : 12.01.2024

బకాయి మొత్తం : రూ.17,95,411/- (అక్షరాల పదిహేడు లక్షల తొంభై ఐదు వేల నాలుగు వందల పదకొండు రూపాయలు మాత్రమే) తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.

స్థిరాస్తి వివరములు : ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు జిల్లా, కందుకూరు టౌన్ మరియు మున్సిపాలిటీ, 2వ బ్లాక్, 7వ వార్డు, డి.నెం.7-2-111, ప్లాట్ నెం.లు.16 మరియు 17, సర్వే నెం.769/1 వద్ద గల 240 చ.గజాల విస్తీర్ణంలోని ఖాళీ ఇంటి స్థలం శ్రీమతి తన్నీరు మంగమ్మ గారికి చెందినది. హద్దులు : తూర్పు : 20 అ.ల వెడల్పు గల బజార్, విస్తీర్ణం 54 అ.లు, పడమర : ప్లాట్ నెం.12 యొక్క స్థలం కొంతవరకు మరియు ప్లాట్ నెం.13 యొక్క స్థలం కొంతవరకు, విస్తీర్ణం 13 అ.లు, ఉత్తరం : ప్లాట్ నెం.15 యొక్క స్థలం, విస్తీర్ణం 40 అ.లు, దక్షిణం : ప్లాట్ నెం.18 యొక్క స్థలం, విస్తీర్ణం 40 అ.లు.

రిజర్వు ధర : రూ.12,40,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,24,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.12,400/-

10) ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : 1) శ్రీ వంతాయలపాటి ప్రసాద్, తండ్రి. వి. శ్రీరాములు, అంతసాగరం గ్రామం, కందుకూరు మండలం, నెల్లూరు జిల్లా-523105. 2) శ్రీ అత్తంటి నాగేంద్రరావు, తండ్రి. ఎ. నారాయణ, ఇంటి నెం.24-2-65, దూబగుంట, కందుకూరు మండలం, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా-523105

డిమాండ్ నోటీసు తేది : 26.07.2023 — స్వాధీనం తీసుకున్న తేది : 16.12.2023

బకాయి మొత్తం : రూ.10,58,358/- (అక్షరాల పది లక్షల యాభై ఎనిమిది వేల మూడు వందల యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే) తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.

స్థిరాస్తి వివరములు : ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, కందుకూరు టౌన్ మరియు మున్సిపాలిటీ, ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ సమీపాన, ప్లాట్ నెం.42, సర్వే నెం.153/2 మరియు 153/3 లో 524 8/9 చ.గజాల విస్తీర్ణం గల ఖాళీ ఇంటి స్థలం యజమాని శ్రీ వంతాయలపాటి ప్రసాద్ గారికి చెందినది. హద్దులు : తూర్పు : 25 అ.ల వెడల్పు రోడ్, విస్తీర్ణం-47 అడుగులు, పడమర : కమ్మ జాతి, విస్తీర్ణం - 53 అడుగులు, ఉత్తరం : ఘంటారి శంకరయ్య మరియు ఇతరుల స్థలం కొంతమేర మరియు 1వ ఐటమ్ కొంతమేర విస్తీర్ణం-97 అడుగులు, దక్షిణం : ప్లాట్ నెం.41 స్థలం, విస్తీర్ణం-104 అడుగులు.

రిజర్వు ధర : రూ.11,30,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,13,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.11,300/-

11) ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : 1) వ్యాపార చిరునామా: మెస్సర్స్ వెంకటేశ్వర ఎంటర్‌ప్రైజెస్, పార్ట్‌నర్స్ : 1) శ్రీ రావి వెంకటేశ్వర్లు, మేనేజింగ్ పార్ట్‌నర్, 2) శ్రీమతి పిస్సింటి సుబ్బాయమ్మ, పార్ట్‌నర్, రిజిష్టర్డు/పరిపాలన కార్యాలయం: డి.నెం.1.47, శివాలయం దగ్గర, టంగుటూరు-523274, ప్రకాశం జిల్లా. యూనిట్/వర్క్స్ : ప్లాట్ నెం.97 & 98, ఇండస్ట్రియల్ పార్కు, సింగరాయకొండ-523101. 2) శ్రీ ఆర్.వెంకటేశ్వర్లు, డి.నెం.1.47, శివాలయం దగ్గర, టంగుటూరు-523274, ప్రకాశం జిల్లా. 3) శ్రీమతి పి సుబ్బాయమ్మ, డి.నెం.1.47, శివాలయం దగ్గర, టంగుటూరు-523274, ప్రకాశం జిల్లా. 4) శ్రీ రావి రమణయ్య, డి.నెం.1.47, శివాలయం దగ్గర, టంగుటూరు-523274, ప్రకాశం జిల్లా. 5) శ్రీమతి రావి సుబ్బరత్నమ్మ, డి.నెం.1.47, శివాలయం దగ్గర, టంగుటూరు-523274, ప్రకాశం జిల్లా.

డిమాండ్ నోటీసు తేది : 05.04.2021 — స్వాధీనం తీసుకున్న తేది : 09.07.2021

బకాయి మొత్తం : రూ.4,89,43,244/- (అక్షరాల నాలుగు కోట్ల ఎనభై తొమ్మిది లక్షల నలభై మూడు వేల రెండు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.

స్థిరాస్తి వివరములు : ఆస్తి నెం.1 : సింగరాయకొండ, ఇండస్ట్రియల్ పార్కు వద్ద సర్వే నెం.1, ప్లాట్ నెం.97 & 98 వద్ద 4827.62 చ.గజాల విస్తీర్ణం గల భూమి మరియు భవనం (షెడ్‌తో కలిపి) మెస్సర్స్ వెంకటేశ్వర ఎంటర్‌ప్రైజెస్ వారికి చెందినది. హద్దులు : తూర్పు : రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం.99, పడమర : ప్లాట్ నెం.88 & 90, ఉత్తరం : రోడ్డు

రిజర్వు ధర : రూ.95,84,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.9,58,400/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.95,840/-

ఆస్తి నెం.2 : ప్రకాశం జిల్లా, టంగుటూరు గ్రామం & పంచాయితీ, తూర్పు ముఖంగా అలకూరపాడు రోడ్డు, సర్వే నెం.901/3, డి.నెం.1-83 దగ్గరలో, వార్డు నెం.1 వద్ద 697.00 చ.గజాల విస్తీర్ణం గల నివాస స్థలం శ్రీ ఆర్.వెంకటేశ్వర్లు గారికి చెందినది. హద్దులు : తూర్పు : అలకూరపాడు రోడ్డు, దక్షిణం : ఆర్.సుబ్బారావు గారి ఆస్తి, పడమర : పంచాయితీ రోడ్డు, ఉత్తరం : రావూ రైస్‌మిల్ వారి యొక్క ఆస్తి.

రిజర్వు ధర : రూ.17,34,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,73,400/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.17,340/-

ఆస్తి నెం.3 : ప్రకాశం జిల్లా, టంగుటూరు గ్రామం & మండలం, ఆయ్యప్ప గుడి దగ్గరలో (శివాలయం వీధి), డి.నెం.1-30 సమీపంలో, సర్వే నెం.1255 వద్ద 334.00 చ.గజాల విస్తీర్ణం గల నివాస స్థలం శ్రీ ఆర్.వెంకటేశ్వర్లు గారికి చెందినది. హద్దులు : తూర్పు : రోడ్డు, దక్షిణం : శ్రీ రావి సుబ్బారావు గారి ఆస్తి, పడమర : పంచాయితీ రోడ్డు, ఉత్తరం : పంచాయితీ రోడ్డు.

రిజర్వు ధర : రూ.8,32,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.83,200/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.8,320/-

ఆస్తి నెం.4 : ప్రకాశం జిల్లా, టంగుటూరు గ్రామం & మండలం, మూసి రివర్ దగ్గర, కె బిట్రగుంట డొంక రోడ్, రావివారిపాలెం ఏరియా, సబ్ డివిజన్ నెం.1100/1, సర్వే నెం.1100 లో ఎకరా.2.3575 సెంట్ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం శ్రీ రావి వెంకటేశ్వర్లు గారికి చెందినది. హద్దులు : తూర్పు : రావి సుబ్బారావు & ఇతరుల భూమి, దక్షిణం : రావి సుబ్బారావు గారి భూమి, పడమర : డొంక, ఉత్తరం : రావి సుబ్బ కమలాకరరావు గారి భూమి.

రిజర్వు ధర : రూ.39,69,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.3,96,900/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.39,690/-

ఆస్తి నెం.5 : ప్రకాశం జిల్లా, టంగుటూరు గ్రామం & మండలం, మూసి రివర్ దగ్గర, కె బిట్రగుంట డొంక రోడ్, రావివారిపాలెం ఏరియా, సబ్ డివిజన్ నెం.1102/2, సర్వే నెం.1102 లో ఎకరా.1.885 సెంట్ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం శ్రీ రావి వెంకటేశ్వర్లు గారికి చెందినది. హద్దులు : తూర్పు : రావి సుబ్బారావు గారి భూమి, దక్షిణం : రావి సుబ్బారావు గారి భూమి, పడమర : డొంక, ఉత్తరం : పమిడి కోటయ్య గారి భూమి.

రిజర్వు ధర : రూ.31,73,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.3,17,300/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.31,730/-

12) దర్శి బ్రాంచ్ | బ్రాంచ్ మేనేజర్ : శ్రీ ప్రతాప్ రెడ్డి | ఫోన్ : 99524 28320

ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-పూచీదారు(లు) : 1) మెస్సర్స్ శ్రీ లక్ష్మి ట్రేడర్స్, ఏకైక ప్రొప్రైటర్ శ్రీ ఇస్తలమూడి చెన్నారెడ్డి, డి.నెం.14-404/34, సర్వే నెం.340/4ఎ, లంబాడి కాలనీ, దర్శి పంచాయితీ ఏరియా, అద్దంకి రోడ్డు, దర్శి గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర-523247. 2) శ్రీ ఇస్తలమూడి చెన్నారెడ్డి, తండ్రి : బ్రహ్మారెడ్డి, చిరునామా 1 : డి.నెం.14-171ఎ, పుచ్చలమిట్ట, దర్శి గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా-523271. చిరునామా 2 : సర్వే నెం.726/1, 726/2, ప్లాట్ నెం.లు.36,37,73 & 74, ఈసిఆర్ మోడల్ విలేజ్ వెంచర్, చింతలపాలెం రోడ్డుకు దక్షిణం వైపున మరియు దగ్గరలో, దర్శి (గ్రామం & మండలం), ప్రకాశం జిల్లా, ఆం.ప్ర-523247. 3) శ్రీమతి మూలే శ్యామల, భర్త: మూలే గోపాలరెడ్డి, చిరునామా : సర్వే నెం.726/1, 726/2, ప్లాట్ నెం.లు.29,30,80 & 81, ఈసిఆర్ మోడల్ విలేజ్ వెంచర్, చింతలపాలెం రోడ్డుకు దక్షిణం వైపున మరియు దగ్గరలో, దర్శి (గ్రామం & మండలం), ప్రకాశం జిల్లా, ఆం.ప్ర-523247. (4) శ్రీ మూలే గోపాలరెడ్డి, తండ్రి: మూలే రత్తయ్య, చిరునామా 1 : సర్వే నెం.726/1, 726/2, ప్లాట్ నెం.లు.29, 30, 80 & 81, ఈసిఆర్ మోడల్ విలేజ్ వెంచర్, చింతలపాలెం రోడ్డుకు దక్షిణం వైపున మరియు దగ్గరలో, దర్శి (గ్రామం & మండలం), ప్రకాశం జిల్లా, ఆం.ప్ర-523247, చిరునామా 2 : డి.నెం.14/215/1, ఆటోనగర్ దగ్గరలో, అద్దంకి రోడ్డు, పుచ్చలమిట్ట, దర్శి గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర-523247.

డిమాండ్ నోటీసు తేది : 05.04.2021 — స్వాధీనం తీసుకున్న తేది : 27.07.2021

బకాయి మొత్తం : రూ.1,65,96,052/- (అక్షరాల ఒక కోటి అరవై ఐదు లక్షల తొంభై ఆరు వేల యాభై రెండు రూపాయలు మాత్రమే) తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.

స్థిరాస్తుల వివరములు : ఐటమ్ నెం.1 : దర్శి, చింతలపాలెం రోడ్డు, సర్వే నెం.726/5బి వద్ద ఈసిఆర్ మోడల్ విలేజ్ లోని సుమారు 238.33 చ.గ.లు విస్తీర్ణం గల ప్లాటు నెం.432 సెమీ-అర్బన్ ఆర్‌సిసి రెసిడెన్షియల్ ఖాళీ స్థలము తనఖాలో ఉన్న టైటిల్ డీడ్స్ ప్రకారం శ్రీమతి మూలే శ్యామల, భర్త : ఎమ్.గోపాలరెడ్డి, నివాసం : దర్శి వారికి చెందిన ఆస్తి. (దర్శి యస్ఆర్‌ఓ నందు రిజిష్టర్ సేల్ డీడ్ తేది.16-07-2015 నాటి డాక్యుమెంట్ నెం.3931/2015 ప్రకారం) హద్దులు : తూర్పు : ప్లాటు నెం.439 యొక్క స్థలము-ఈవైపున 33 అడుగులు, దక్షిణం : ప్లాటు నెం.433 యొక్క స్థలము - ఈ వైపున 65 అడుగులు, పడమర : 33 అడుగులు రోడ్డు - ఈ వైపున 33 అడుగులు, ఉత్తరం : ప్లాటు నెం.431 యొక్క స్థలము- ఈ వైపున 65 అడుగులు.

ఐటమ్ నెం.2 : దర్శి, చింతలపాలెం రోడ్డు, సర్వే నెం.726/5బి వద్ద ఈసిఆర్ మోడల్ విలేజ్ లోని సుమారు 238.33 చ.గ.లు విస్తీర్ణం గల ప్లాటు నెం.433 సెమీ-అర్బన్ ఆర్‌సిసి రెసిడెన్షియల్ ఖాళీ స్థలము తనఖాలో ఉన్న టైటిల్ డీడ్స్ ప్రకారం శ్రీమతి మూలే శ్యామల, భర్త : ఎమ్.గోపాలరెడ్డి, నివాసం : దర్శి వారికి చెందిన ఆస్తి. (దర్శి యస్ఆర్‌ఓ నందు రిజిష్టర్ సేల్ డీడ్ తేది.16-07-2015 నాటి డాక్యుమెంట్ నెం.3931/2015 ప్రకారం) హద్దులు : తూర్పు : ప్లాటు నెం.438 యొక్క స్థలము-ఈవైపున 33 అడుగులు, దక్షిణం : ప్లాటు నెం.434 యొక్క స్థలము - ఈ వైపున 65 అడుగులు, పడమర : 33 అడుగులు రోడ్డు - ఈ వైపున 33 అడుగులు, ఉత్తరం : ప్లాటు నెం.432 యొక్క స్థలము- ఈ వైపున 65 అడుగులు.

